FOCUS TELUGU TV
అనునిత్యం - ప్రజాపక్షం


@netifocusnews @focustv
www.netifocusnews.com
http://epaper.netifocusnews.com
TS-18-0006625

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక || హైదరాబాద్ || బుధవారం 29, మే 2024 || పేజీలు: 04

## ఫోన్ ట్యాపింగ్ అంశంపై మౌనమెందుకు?



### రాష్ట్రంలో విద్యుత్ సమస్యే లేదు..

### వినియోగం పెరగడంతోనే అంతరాయం

- మేడిగడ్డ ప్రాజెక్టు వెన్నెముక విరిగిందని ముందే చెప్పాం..
- గత ప్రభుత్వం నీళ్లను సముద్రంలోకి విడిచారు
- సముద్రంలో పోసిన నీళ్లకు కరెంట్ బిల్లు కట్టాం
- కేసీఆర్ అసెంబ్లీకి వస్తే అన్నీ చర్చిస్తాం
- మీడియా చిట్‌చాట్‌లో సీఎం రేవంత్



నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ-మే28:

తెలంగాణలో విద్యుత్ సమస్య లేదన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. విద్యుత్ వినియోగం పెరగడంతో సరఫరాలో కొన్నిచోట్ల అవాంతరాలు ఏర్పడుతోందన్నారు. పనిలోపనిగా తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై రోజుకో విషయం వెలుగులోకి వస్తోంది. ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి, అక్కడి మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా కీలక విషయాలను వెల్లడించారు. చీటికి మాటికీ సీబీఐ విచారణ కోరే కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావులు, ఫోన్ ట్యాపింగ్ విషయంలో ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని అన్నారు. ఎందుకు సీబీఐ విచారణ కోరలేదన్నారు. ఈ వ్యవహారంలో పోలీసులకు కావాల్సినంత స్వేచ్ఛ ఇచ్చామన్నారు. మా ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేయలేదని, ఆ అవసరంలేదని మాకు లేదన్నారు. ట్యాపింగ్ లాంటి వెదవ పనులు తాము చేయమని చెప్పుకొచ్చారు. అసెంబ్లీలో మిగతా 2లో..

## రాష్ట్ర అవతరణ వేడుకలకు సోనియా..

- పర్యటనకు పార్టీ శ్రేణుల ఏర్పాట్లు : సీఎం రేవంత్
- సోనియాను ఆహ్వానించాక రేవంత్ వెల్లడి



నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్:

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు కాంగ్రెస్ అగ్ర నేత సోనియా గాంధీని సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ అయిన ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులోఆమె చొరవ, కృషి పట్ల ప్రజల్లో ఉన్న అభిమానం, ఆదరణ గురించి సోనియాకు వివరించారు. రాష్ట్రావతరణ వేడుకలకు ఆహ్వానించడానికి మంగళవారం సాయంత్రం సోనియా నివాసానికి వెళ్లిన రేవంత్.. ఆమెతో పలు అంశాలపై చర్చించారు. దాదాపు అరగంటపాటు సాగిన సమావేశంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు, పార్లమెంటు ఎన్నికలు జరిగిన తీరు, ప్రభుత్వ పథకాల అమలు తదితరాలను వివరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజల తరపున అవతరణ వేడుకలకు సోనియా గాంధీని ఆహ్వానించానని, తెలంగాణకు వచ్చేందుకు సోనియా సూత్రప్రాయంగా మిగతా 2లో..

## ఢిల్లీ లిక్కర్ స్కాంలో మరో సంచలనం

- కెసిఆర్‌కు తెలిసే లిక్కర్ స్కామ్ వ్యవహారం
- కోర్టుకు తెలియచేసిన ఈడీ

2





## ఘనంగా ఎన్టీఆర్ జయంతి

- ఎన్టీఆర్ ఘాట్ వద్ద బాలకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్ నివాళులు

2

## ఆర్టీఏపై ఏసీబీ కొరడా

- రాష్ట్ర వ్యాప్తంగా 12చోట్ల సోదాలు..
- నగరంలో ఏకకాలంలో దాడులు
- నగదు, డాక్యుమెంట్ల స్వాధీనం
- కార్యాలయాల్లో నిలిచిపోయిన పౌరసేవలు



నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్:

మలక్ పేట్, బండ్లగూడా, టోలిచౌకి, రంగారెడ్డి, సిద్దిపేట, కరీంనగర్, నల్లగొండ, మహబూబ్‌నగర్, మహబూబాబాద్ జిల్లాలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. సాలూరు చెక్ పోస్ట్ నిజామాబాద్, భోరజ్ చెక్ పోస్ట్ ఆదిలాబాద్, అశ్వరావుపేట చెక్ పోస్ట్ ఖమ్మంలోను తనిఖీలు చేపట్టారు. ఏసీబీ సోదాల్లో లెక్కలు చూపని మొత్తం 2లక్షల 70 వేల720 రూపాయలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. లెక్కలోకి రాని సొమ్ముతో పాటు పలు అవకతవకలను సైతం ఏసీబీ అధికారులు గమనించారు. సోదాల్లో మొత్తం 15 బృందాలు పాల్గొన్నాయి. మిగతా 2లో..



## కొండచరియలు, క్వారీ కూలి 27మంది మృతి

- క్వారీలో చిక్కిన మరికొందరు
- భారీ వర్షాలకు పలుచోట్ల కూలిన కొండ చరియలు
- ఆరో నంబరు హైవేపై రాకపోకలకు అంతరాయం
- క్వారీలో చిక్కుకున్న మరికొందరు

నేటి ఫోకస్ న్యూస్, ఐజ్వాల్, మే 28:

రీమల్ తుపానుతో మిజోరం రాష్ట్రాన్ని భారీ వర్షాలు ముంచెత్తాయి. ఈ రాష్ట్రంలోని ఐజ్వాల్ జిల్లాలో మంగళవారం ఉదయం గ్రానైట్ క్వారీ కూలి 17మంది మృతి చెందారు. మరికొందరు గల్లంతయ్యారు. అలాగే రాష్ట్రంలో వేర్వేరు చోట్ల కొండచరియలు ఇళ్లపై కూలి 10మంది మృతి చెందగా పలువురు గల్లంతయ్యారు. గ్రానైట్ క్వారీ నుంచి 17మృతదేహాలను వెలికితీసినట్లు మిజోరం మిగతా 2లో..



## 400 కాదు.. దమ్ముంటే 200 సీట్లు తెచ్చుకోండి

- మోదీ ప్రకటనలపై ఖర్గే మండిపాటు

2

## రైతన్నలకు ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి

- సీఎం రేవంత్ రాజకీయ పర్యటనలతో కాలం గడిపేస్తున్నారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శ

2



## ఇండియా కూటమి వస్తే ఇంటి పెద్దకు లక్ష

- పంజాబ్ ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ సీఎం భట్టి హామీ
- జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు, దేశ సంపద ఈ దేశ ప్రజలకే చెందాలి
- కాంగ్రెస్ 55 ఏళ్ల పాలనలో ఏనాడూ పూజలను అడ్డుకోలేదని వెల్లడి

2



